మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 27 జనవరి 2024 పేజీలు 8

# ఉత్కంఠరత రేపుతున్న మున్సిపల్ అవిశ్వాసం

- నేడు కౌన్సిల్‌లో అవిశ్వాస తీర్మాణం
- చైర్మన్, వైస్ చైర్మన్‌లు గద్దె దిగడం ఖాయం
- వేరువేరుగా విహార యాత్రకు వెళ్ళిన కాంగ్రెస్, టిఆర్‌యస్ సభ్యులు




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ మున్సిపాల్ పాలకులపై అవిశ్వాస తీర్మాణానికి వేళయైంది. టిఆర్‌యస్ అధికారంలో ఉండగా మేజార్టి స్థానాలలో గెలిచిన ఆ పార్టీ నేతలు చైర్మన్ల, వైస్ చైర్మన్‌గా నెగ్గారు. అయితే అయితే సీన్ మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా ఎమ్మెల్యేగా ఓడిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గెలుపొందారు. అప్పట్లో ఉన్న కొంతమంది కాంగ్రెస్ కౌన్సిలర్లను టిఆర్‌యస్ పార్టీ తమ వైపుకు తిప్పుకున్నది. ఈ సారి పరిస్థితి తారుమారైంది. టిఆర్‌యస్ కాంగ్రెస్ సభ్యుల మధ్య పోటా పోటీ నెలకొంది. ఇప్పుడు ఉన్న మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింహులు, వైస్ చైర్మన్ తాటి గణేష్ కుమార్‌లపై నమ్మకం లేదు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధిపత్యం కారణంగానే తమ వార్డులలో అభివృద్ధి జరగలేదు అని ఆరోపిస్తు మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణానికి నోటిసులు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రవినాయక్‌ను కూడా కలిసి విన్నవించారు. ఈ నెల 27న పాలమూరు మున్సిపల్ అవిశ్వాస తీర్మాణానికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అటు టిఆర్‌యస్ పార్టీలకు చెందిన నాయకులు అవిశ్వాసం పట్ల తర్జన భర్జన పడుతున్నారు. ఈ అంశం ఇక్కడ ఉత్కంఠరత రేపుతుంది. ఆవిశ్వాస తీర్మాణం సందర్భంగా ఆయా పార్టీల నేతలు తమ కౌన్సిలర్లకు విప్ జారిచేశారు. ఇందులో కొంతమంది బిఆర్‌యస్ సభ్యులు విప్ తీసుకోలేదు. మరోవైపు రెండు శిభిరాలుగా విడిపోయి కౌన్సిలర్లు వేరు వేరుగా విహారయాత్రకు వేళ్ళారు. కాంగ్రెస్ తరపున చైర్మన్ రేసులో ఉన్న ఆనంద్ గౌడ్ అధ్వర్యంలో మేజార్టీ కౌన్సిలర్లు శిభిరానికి వెళ్ళినట్లు తెలుస్తుంది. అదేవిధంగా బిఆర్‌యస్‌కు చెందిన నాయకులు కోరమోని వెంకటయ్య ఆధ్వర్యంలో మరి కొంత మంది మిగతా 2లో

## పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

### - బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె ఆరుణ, శాంతి కుమార్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్ల దామరగిద్ద వాసి అయిన దాసరి కొండప్పకు జాతీయ స్థాయి పద్మ శ్రీ అవార్డు రావడం ఎంతో అభిందనీయమని మిగతా 2లో

# మువ్వన్నెల సంబురం





## స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ప్రభుత్వ ప్రాధాన్యతలు

### - నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మేజర్‌న్యూస్:** సమాజంలోని అన్ని వార్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయం సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగానే ఆరుగ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీగైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తోకల్సి కలెక్టర్ ఉదయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం కలెక్టర్ ప్రసంగిస్తూ ఆరు గ్యారంటీలను ప్రస్తావించారు. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేయండం జరిగిందని ఆర్టీసీలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి సంబందించి ఇప్పటి వరకు జిల్లాలో 15లక్షల84వేల 812మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నట్లు వెల్లడించాడు. మిగిలిన పథకాల అమలుకు మిగతా 2లో





**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఎస్పీ రితిరాజ్ , జడ్పీ చైర్మన్ సరిత, అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృధి కార్యక్రామాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. బాల భవన్ విద్యార్థులచే థింసా నృత్యం పలువురుని అలరించింది. అదేవిదంగా సరస్వతి విద్యా మందిర్ విద్యార్థులచే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై నృత్యా ప్రదర్శన ఆకట్టుకుంది. కే.జి.బి బాలికల ఉండవెల్లి విద్యార్థులచే పిరమిడ్స్ ప్రదర్శన, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన, విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రగతి విద్యాలయం విద్యార్థులు రంగేళీ నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పిరవి, ఆర్డీవో చంద్రకళ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. గద్వాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సబ్ రిజిస్టర్ చంద్రశేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సయ్యద్ నయూమ్, రంజిత్, రవికాంత్, దస్తావేజు లేఖరుల జిల్లా ప్రదాన కార్యదర్శి సలీం, దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు పాల్గొన్నారు. టీజేఎస్ పార్టీ కార్యాలయంలో 2లో



## అర్హుల లబ్దికై కృషి

### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా ప్రభుత్వం, సిబ్బంది శ్రమిస్తోందని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో అర్హులైన వారందరికీ పథకాల లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం గణతంత్ర వేడుకలను వనపర్తి జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. తెలంగాణలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చే కార్యాచరణను ప్రభుత్వం ప్రారంభించిందని అందుకు గాను జిల్లాలో ప్రజాపాలన ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తులను ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. “మహాలక్ష్మి పథకం” ద్వారా రాష్ట్రంలోని ఏప్రాంతానికైనా ఆర్టిసి పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు చూపి ఉచితంగా ప్రయాణం చేసేందుకు ప్రభుత్వం వీలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మాహాలక్ష్మి పథకం ప్రారంభిం చిన (డిసెంబర్ 9, 2023) మిగతా 2లో

## మున్సిపల్ అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్‌యస్ కౌన్సిలర్లు ప్రత్యేక శిబిరానికి తరలినట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండాగా మహబూబ్‌నగర్ మున్సిపాలటి పరిధిలో మొత్తం 49 మంది సభ్యులు ఉన్నారు. బిఆర్‌యస్ నుండి 36 మంది ఉండగా, కాంగ్రెస్ నుండి 6 గురు, యంఐయం నుండి 4, బిజెపి నుండి ముగ్గురు ఆయా వార్డులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నేడు జరగబోయే ఆవిశ్వాస తీర్మాణం పట్ల సర్వత్ర ఉత్కంఠత నెలకొన్నది.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ బిజెపి అధ్యక్షురాలు జాతీయ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం అవార్డు గ్రహిత స్వగృహనికి చేరుకొని ఆయనకు ఘనసన్మానం చేశారు ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, శాంతి కుమర్‌లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఇలాంటి ప్రావీణ్యం గల కాళ కారులను గుర్తించి నరేంద్రమోడీ ప్రభుత్వం ఆయన బుర్ర వీణ కళాను గుర్తించి తారతమ్యం లేకుండా పద్మశ్రీ అవార్డు ఇవ్వడమంటే మహా గొప్ప విషయం అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురవు నామజి జిల్ల బిజెపి యువనాయకులు కె.సత్యయదవ్ నాయకులు రతంగ్ పాండు రెడ్డి మండల నాయకులు సత్యనారాయణ, గోపాల్ రావు మాణిక్, టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతలు

(మొదటి పేజీ తరువాయి)

సంబందించి ప్రజాపాలన పేరుతో లబ్దిదారుల ఎంపిక కోసం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులు సేకరించడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా అభయహస్తం పథకానికి 2లక్షల 76వేల 804దరఖాస్తులు ఇతర పథకాలకోసం 65వేల 842దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. యువతకు ఉపాది, ఉద్యోగాలకల్పన నైపుణ్యాల అభివృద్దిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం కలెక్టర్ ఎస్పీలు పోలీస్ వాహనంలో పరేడ్ గ్రౌండ్‌లో తిరుగుతూ గౌరవ వందనం స్వీరించారు. స్వాతంత్ర సమర యోధుల కుటుంభాలను సత్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పథకాలనుతెల్పుతూ ఆయా శాఖల ఆద్వర్యంలో ప్రచార రథాలు పరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శననిర్వహించారు.

## అర్హుల లబ్దికై కృషి

(మొదటి పేజీ తరువాయి)

నుండి ఇప్పటి వరకు దాదాపు 12లక్షల 74వేల మంది మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణించి 5కోట్ల 35 లక్షల రూపాయల లబ్దిపొందడం జరిగిందన్నారు. అలాగే ఈపథకము ప్రారంభించిన తరువాత వనపర్తి డిపో ఆక్యుపెన్సీ రేషియో డిసెంబర్ 2023లో 84% ఉంటే ఈమాసంలో 100%కి చేరిందని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యసేవ, వైద్య సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వం ఖచ్చితమైన ఆలోచనతో, గతంలో ప్రారంభించిన "రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని" ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా పెరిగిన వైద్య ఖర్చులు, సేవలను మరింత విస్తృతపరిచి పదిలక్షల రూపాయల వరకు ఉచితవైద్యం పొందేలా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది అని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి, శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీతో కలిసి స్వాంతంత్ర్య సమర యోధురాలు సీతమ్మ, తెలంగాణ పోరాటంలో అమరులైన కుటుంబ సభ్యులు సురేష్, నాగరాజులను సన్మానం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రజలు వీక్షించారు. స్టాళ్లు అన్ని పోటీపడి అందంగా తీర్చిదిద్దారు. ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, పోలీస్, ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్ ఎల్బీ సంచిత్ గంగ్వార్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **గద్వాల** టీజేఎస్ పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లోతెలంగాణ జన సమితి నాయకులు వీరేష్ విద్యార్థి సంఘ నాయకులు మహబూబ్ బాషా మధు రాజు ఇస్మాయిల్ వివిధ మండలాలనాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా ఎంఎఎల్డి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. కలందర్ బాషా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, కో ఆర్డినేటర్ లవిన మంజులత, సీనియర్ అధ్యాపకులు కృష్ణమూర్తి, నర్సింహులు, సత్యన్న పాల్గొన్నారు.

## తేనేటి విందులో ఎమ్మెల్సీ ఎమ్మెల్యే మాజీ జడ్పిటిసి

**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోయిల్ దీన్నే గ్రామంలో వెంకటేశ్వర రెడ్డి ఆహ్వానం మేరకు తేనేటి విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వడ్డేపల్లి మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి గ్రామస్తులు శాలువా పూలమాలలతో సత్కరించారు. అనంతరం గ్రామ సమస్యలపై గ్రామస్తులతో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొంకల చంద్ర గౌడ్ కుర్వ కృష్ణ, కృష్ణుడు, ఎర్ర మద్దిలేటి, మద్దిలేటి, రవి, రఫీ, రాఘవేంద్ర, నాగన్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## తప్పుడు అఫిడవిట్లు సమర్పించి ప్రభుత్వ భూమిని అమలు చేసిన, చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవాబ్ పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని అమలు చేసేందుకు కోర్టులో తప్పుడు అఫిడవిట్లు సమర్పించిన వారిపై దానిని అమలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి మీడియా ద్వారా మరియు సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు. దీనిని చూసిన కొందరు సోషల్ మీడియాలో స్పందించి ప్రభుత్వ భూమిని అమలు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డిని సోషల్ మీడియాలో కోరారు.

## 28న జిల్లా గిరిజన సేవా సంఘ సమావేశం

**మహబూబ్నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలోని స్థానిక కీర్తి"శేషులు" రామావత్ పంతు నాయక్ గిరిజన భవన్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గిరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మరియు మహబూబ్నగర్ మండలం జడ్పిటిసి కెలవత్ శేఖర్ నాయక్ మాట్లాడుతూ, 28న జిల్లా గిరిజన సేవా సంఘం మహబూబ్నగర్ జిల్లా కమిటీ కొత్తగా ఎన్నుకోవడానికి సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రస్తుత కమిటీ యొక్క కాలపరిమితి పూర్తయినందున అందుబాటులో ఉన్న ప్రతి ఒక్క జిల్లా గిరిజన సేవా సంఘం మరియు గిరిజన సేవా సంఘం మాజీ నాయకులు , ఇప్పుడు కమిటీలో ఎవరైతే గిరిజన సేవా సంఘం రాజ్యాంగం యొక్క హక్కుల కొరకు పోరాటం చేయాలనే వారు ఆదివారం హాజరవ్వాలన్నారు. నూతన కమిటీ ఎన్నికల్లో సూచనలు సలహాలు తెలియజేయాలన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంలు అందుకున్న. దేవరకద్ర మండల అధికారులు

**దేవరకద్ర మేజర్ న్యూస్:** తాము చేసే వీధి పట్ల ఎంతో శ్రద్ధతో తన వృత్తి దైవంగా భావించి విధులు నిర్వహించే దేవరకద్ర మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న టువంటి ఇద్దరు అధికారులు .దేవరకద్ర మండల. ప్రణాళిక మరియు ఘనంక . అధికారి. శిరీష. అదేవిధంగా .ఎలక్షన్ సీనియర్. అసిస్టెంట్ ఆధికారి సృజన్.లు తహసిల్దార్ కార్యాలయం.లో విధులు నిర్వహిస్తున్న. సందర్భంగా శుక్రవారం రోజు రిపబ్లిక్ డే సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్. రవి నాయక్. మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డిల వారి. చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకొని అందరి మన్ననాలు పొందారు. వారు మాట్లాడుతూ. దేవరకద్ర మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి నా విధి నిర్వహణలో సేవలు అందిస్తానని వారు తెలిపారు.

## మాంటేస్సోరిలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**అలంపూర్ మేజర్‌న్యూస్:** అలంపూర్ స్థానిక మాంటిస్సోరి పాఠశాలలో రిపబ్లిక్ వేడుకలను పురష్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ సమావేశమయ్యారు. వందేమాతర గీతం తో కార్యక్రమము ప్రారంభమైంది. విద్యార్థులు ఝండా ఉంచా రహే హమారా గీతమును ఆలపిస్తూ ఉండగా ప్రిన్సిపల్ శ్రీమతి. పి. నాగలక్ష్మి మేడం గారు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు చక్కని దేశభక్తి గీతాలు ,కవితలు, రిపబ్లిక్ డే చరిత్రను వివరించే ఉపన్యాసాలు ఇచ్చి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె .ఎన్ .వి .రవి ప్రకాష్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలతో అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి పి నాగలక్ష్మి మాట్లాడుతూ మన భారతీయ రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగ అన్నింటిలో ఉత్కృష్టమైనదని, పౌరులందరూ రాజ్యాంగబద్ధమైన విధులను కూడా ఆచరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## అలంకరణలేని అంబేద్కర్ విగ్రహం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల ప్రధాన కూడలైన సిగ్నల్ గడ్డపై డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టు శుభ్రం చేయెలేదు. విగ్రహం పక్కనే ఉండే ప్రభుత్వ కారాలయాలను మాత్రం విద్యుత్ దీపాలతో అలంకరించడం గమనార్హం. ఈ నేపథ్యంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు పానుగంటి సురేందర్, అంకూర్ డేవిడ్, ఎంఆర్‌పిఎస్ సీనియర్ జిల్లా నాయకులు దగ్గుల బాల్ రాజ్ మాదిగ స్థానిక మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్‌ను ఫోన్‌లో వివరణ కోరే ప్రయత్నం చేయగా స్విచ్చాఫ్ వచ్చింది. దింతో మున్సిపల్ కమిషనర్ రాజ్యాంగ నిర్మాత విషయంలో అనుసరించిన నిర్లక్ష్య ధోరణిపై జడ్చర్ల తహసీల్దార్ సత్యనారాయణ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడానికి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టు సంఘం నాయకులు దాసు, అజ్జు, బాబయ్య, సురేష్, జైపాల్, అమర్, శశి, రాజేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ ప్రేరణా తరగతి

**గద్వాల మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు) గద్వాలలో ఎన్ సీసీ పూర్వ విద్యార్థి సుబేదార్ సాయికుమార్ గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరైపాఠశాలలో నిర్వహింపబడుతున్న ఎన్ సీసీ విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఇమ్మానియేల్, మధుసూదన్ బాబు, పి.డి ఆనంద్ శిష్యుడిగా 1998లో పదవతరగతి పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలఅభివృద్ధిలో క్రమశిక్షణకు మారుపేరైన ఎన్ సీసీ విద్యార్థుల పాత్ర కూడా కీలకమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందే ప్రశంసా పత్రాలు ఉన్నతస్థాయికి చేరడానికి తోడ్పడతాయని, అందుకోసం ప్రతిఒక్క ఎన్ సీసీ క్యాండిడేట్స్ కృషిచేయాలని కోరారు. ఎంసిసిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థినులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మానియేల్, సుబెదర్ సాయికుమార్, ఎన్ సీసీ ఇంఛార్జి సమరసింహారెడ్డి , పిడి హైమావతితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో రేప రేప లాడిన మువనెల జెండా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని శుక్రవారం నాడు గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా. స్థానిక గ్రామపంచాయతీ ఎంపీడీవో తహసిల్దార్ పోలీస్ స్టేషన్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రజా భవన్ కార్యాలయం. ఇలా తదితర ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో పాఠశాలలోను జెండాను వివిధ.శాఖల అధికారులు ఎగరవేశారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజా భవన్ లో ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకుని నివాళులు అర్పించారు.ఎంతో మంది త్యాగఫలం ద్వారానే ఈరోజు మనం ఈ గణతంత్ర వేడుకలను జరుపుకుంటున్నామని. వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడవి అజిలాపూర్ గ్రామ సర్పంచ్‌ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలంలోని అడవి అజిలాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అడవి అజిలాపూర్ గ్రామ సర్పంచ్ జంగం విశ్వనాథం ను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు హరీష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ ,పంపిణీ చేయడం పాఠశాల ఆవరణలో త్రాగునీటి కోసం వాటర్ ట్యాంక్ అందించడం, పాఠశాల ఆఫీస్ కార్యాలయం నందు కంప్యూటర్‌ను ఇప్పించడం వల్ల ఘనంగా సర్పంచ్ విశ్వనాథం ను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పాఠశాలకు కావలసిన అన్ని రకాల వసతులను కల్పించడంలో ముందుంటానని తెలియజేశారు. పాఠశాల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిందెవరు తెచ్చిందెవరు పోస్టర్ ఆవిష్కరణ

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ ఇచ్చిందెవరు తెచ్చింది ఎవరు పేరుతో రూపొందించిన వాల్ పోస్టర్ను తెలంగాణ ఉద్యమ గాయకుడు సుక్క రాంనర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుక్క రాం నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది ఎవరు తెచ్చింది ఎవరు అంశంపై రూపొందించిన పాటను ఈ ఫిబ్రవరి 18న ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో జరుగు సభలో విడుదల చేయనున్నామన్నారు. తెలంగాణ తొలి దశ,మలిదశ పోరాటాల్లో ఎంతోమంది కవులు, గాయకులు, విద్యార్థి యువత, మేధావులు, రచయితలతో పాటు రాజకీయ పార్టీల పాత్ర ఉందన్నారు. తెలంగాణ తొలి, మలి దశ, ఉద్యమాల్లో వేలాదిమంది అమరులయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి, జైలు జీవితం అనుభవించిన వారికి విలువ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమ అస్తిత్వంలో భాగస్వామ్యమైన కవి గాయకులను చైతన్యం చేసేందుకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో సభ జరుపబోతు న్నామన్నారు. ఉద్యమ నేపథ్యాన్ని,సత్యాన్ని, త్యాగాలను ఒక వ్యక్తికో ఒక పార్టీ కో పరిమితం కాకుండా తెలంగాణ సమాజానికి, భవిష్యత్ తరానికి కవులు కళాకారులు రచయితలు మేధావులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల లో నీ కవులు,గాయకులను మేధావులను కలిసి సభ ఆవశ్యకతను తెలియజేస్తున్నామన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి పాలవ మూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడాల బోరు కృష్ణయ్య,లింగ గాళ్ళ నరసింహులు, డీఎస్పీ గండేడ్ మండల అధ్యక్షుడు పసుల శ్రీనివాస్, రంగారెడ్డిపల్లి వివేకనందు, నర్సింగ్ రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డుగ్రహీత దాసరి కొండన్నను అభినందించిన సామజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన దాసరి కొండప్ప కు పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా దాసరి కొండప్ప ని సామాజిక కార్యకర్త శ్రీనివాస్ అభినందించారు ఈ సంధ్బంగా అయన మాట్లాడుతూ బుర్ర వీణ వాయించడం లో ప్రవీణ్యం సంపాదించి మంచి పేరు తెచ్చుకొని గతం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అప్పటి సీఎం కెసిఆర్ గ్రామీణ కళల ను ప్రోత్సహం చెయ్యాలి, వారికీ తగిన గుర్తింపు ఇవ్వాలి అనే ఆలోచన తో అచంపేట్ ప్రాంత కి చెందిన కిన్నెరా మొగిలయ్య కు రాష్ట్ర స్థాయి అవార్డు ఇవ్వడం జరిగింది అదే విధంగా దాసరి కొండప్ప కళా ను కూడా గత ప్రభుత్వం గుర్తించింది కిన్నెరా మొగులయ్య కు పద్మశ్రీ అవార్డు రాగానే కెసిఆర్ కోటి రూపాయలు ప్రకటించారు ప్రస్తుతం కెసిఆర్ గుర్తింపు కు కొనసాగింపుగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కూడా దాసరి కొండన్న ను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సంతోషం, కేంద్ర ప్రభుత్వనికి ధన్యవాదములు తెలిపారు, గతంలో కేసీఆర్ కిన్నెరా మొగులయ్య కి పద్మశ్రీ అవార్డు రాగానే కోటి రూపాయలు ప్రభుత్వం తరపున ప్రకటించి నట్లే ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కూడా కోటి రూపాయలు ప్రకటించి దాసరి కొండన్న కుటుంబంని ఆదుకోవాలని గవినో ళ్ల శ్రీనివాస్ కోరారు.

## హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డికి ఉత్తమ అవార్డు

### - కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కృష్ణారెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డికి శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహబ ూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డికి ఉత్తమ సేవా పురస్కార్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి మా ట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి నాయక్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకోవడం సంతోషం గా ఉందన్నారు. తనకు ఈ అవార్డు వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న మండల అధికారులు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** చిన్నచితకుంట మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధు లను నిర్వహిస్తున్న సూపరిం టెండెంట్ ఎండి మొహసీన్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎంగా విధులను నిర్వహిస్తున్న కె .విష్ణుచారి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.రఘు.లకు శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి.ల చేతుల మీదుగా చిన్నచిత కుంట మండల అధికారులకు ఉత్తమ అవార్డులను అందజేశారు ఉత్తమ అవార్డులు అందుకున్న మండల అధికారులు మాట్లాడుతూ తాము చేసిన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి నాయక్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డులను అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు తమకు అవార్డులను ఇచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందజేసిన సామాజికవేత



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహా రం అందజేసిన కౌకుం ట్ల మండల సామాజి కవేత్త షేక్ అబ్దుల్ జాం గిర్. అల్పాహారం అందించిన జాంగిర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ప్రధా నోపాధ్యాయులు సుమన్ మహారాజ్ విద్యా కమిటీచైర్మన్‌రాజుఉపాధ్యాయ బృందం.

# మోమినపుర్ గ్రామంలో ప్రోటోకాల్ రగడా

### - జాతీయ జండా ఆవిస్కరణకు పిలిచి అవమానపరిచారంటు ఉప సర్పంచ్ హన్మంతు ఆవేదన









**మద్దూరు మేజర్‌న్యూస్:** మద్దూరు మండలంలో మొమినపుర్ గ్రామంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రోటోకాల్ రగడా చోటు చేసుకుంది, గ్రామ ఉప సర్పంచ్ హన్మంతు మాట్లడుతూ, సర్పంచు, గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి,జండా అవిస్కరణకు పాత గ్రామ పంచాయతి దగ్గరకు పిలచి,జండా కార్యక్రమం చేపట్ట లేదని తాను అవేదన చెందారు, వివరాలకు వెళితే మోమినాపూర్ గ్రామంలో ఎన్నార్ ఇజీఎస్ నిధులతో 20 లక్షల రూపాయల తో గ్రామపంచాయతీ భవనము నిర్మించారు, అట్టి భవనము పూర్తి అయిందని, సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చామని సర్పంచ్ గోవర్ధన్ అన్నారు వారు, భవనము ప్రారంభం చేసుకోమని బదులిచ్చారన్నారు, సంబంధిత అధికారులు చెప్పినట్టు మా దగ్గర ఆధారాలు ఉన్నాయి అన్నారు, అయితే జాతీయ జెండా ఇక్కడే కొత్త భవనం దగ్గర ఎగిరేసామని గ్రామ సర్పంచ్ గోవర్ధన్ తెలిపారు జాతీయ జెండా ఆవిష్కరణకు గ్రామ కార్యదర్శి హాజరు కాలేదు అనీ ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలు కావస్తున్న పాత గ్రామపంచాయతీ దగ్గర కార్యదర్శి కూర్చున్నదని గ్రామస్తులు, ఉప సర్పంచ్ హనుమంతు తెలిపారు, విషయం తెలుసుకున్న పత్రిక విలేకరులు గ్రామానికి చేరుకునే లోపే గ్రామం నుంచి పంచాయతీ కార్యదర్శి విజయ లక్ష్మీ తన ద్విచక్ర వాహనాన్ని పాత పంచాయతీ కార్యాలయం దగ్గర వదిలిపెట్టి వెళ్లినట్టు సమాచారం,ఇట్టి విషయంపై, కొత్త గ్రామపంచాయతీ భవనాన్ని ఎవ్వరికీ సమాచారం ఇవ్వకుండా ఎలా ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ కి సంబంధిత అధికారులకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఉపసర్పంచ్ హనుమంతు తెలిపారు.

## రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు విస్తృత పరుద్దం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ సెక్రెటరీ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కొల్లాపూర్ చౌరస్తా నందు నిర్మాణ దశలో ఉన్న రెడ్ క్రాస్ నూతన భవన సముదాయంలో మేనేజింగ్ కమిటి సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం పనులు పూర్తి కోసం ఫండ్స్ సేకరణ మరియు జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులలో సామాజిక బాధ్యత పెంచేలా కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థికి సి.పి.అర్. ట్రైనింగ్ అందించాలని, క్రీడలలో ఉత్సహా వంతులైన విధ్యార్థులకు సమ్మర్ క్యాంపుల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత లాంటి సమాజిక అంశాలపై 1000 మంది విద్యార్థులతో 2కె రన్ నిర్వహణ లాంటి విన్నుతనమైన కార్యక్రమాల నిర్వహణకు సరైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని నిర్ణయాలను సభ్యులు ఓకె అభిప్రాయంతో ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి, ట్రెజరర్ రాధ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్, రెడ్ క్రాస్ సభ్యులు డా. వెంకట్ దాస్, కుమార్, రాజ్ కుమార్, దినకర్, శ్రీధర్, కృష్ణ రావు, సాయిబాబా, మేషక్, సురేష్, రాజవర్ధన్ రెడ్డి, ప్రసాద్, సురేష్ బాబు, సత్యం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహాకారంతోనే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నిక



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా పాలెం పంచాయతీ ఎంపిక కావడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది సహాకారంతోనే సాధ్యమైందని సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పాలెం మేజర్ గ్రామపంచాయతీని జిల్లాలో ఉత్తమ పంచాయతిగా ప్రకటిం ప్రకటించడంపై ఆమె హర్షం వ్యక్తం చేసి మాట్లాడారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులు గ్రామాని పరిశు భ్రంగా ఉంచడంలో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. అలాగే అరోగ్య సేవలు, పౌష్టికాహారం బాలింతలకు, చిన్నారులకు అందించడంతో ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్ల సేవలు వెల కట్టలేనివని అన్నారు. ఆయా శాఖల అదికారులు, ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు సహాకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ సిబ్బందిని ఉత్తమ విశిష్ట సేవా పురస్కారాలను అందజేసి మెమొంటో, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్య, ఉపసర్పంచ్ చికొంద్ర రాములు, ఎంపీటీసీ సోములమ్మ, సి.తిరుపతయ్య, ఐల రవీందర్ రెడ్డి, స్వామి, అమరేందర్. బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## బాలికలు కరాటేలో నైపుణ్యత సాధించాలి : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** బాలికలు కరాటేలో శారీరకంగా మిమ్ములను రక్షించుకునేందుకు నైపుణ్యత సాధించాలని దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థినులకు, అంతర్రాష్ట్ర క్రీడాలలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు మెడల్స్ కరాటే విద్యార్థినిలకు ఎల్లో బెల్ట్ లను ఎమ్మెల్యే అందజేశారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి ఇప్పటికే 10 పాఠశాలలను పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు రేపు నియోజకవర్గంలోని పాఠశాలల ఉపాధ్యాయులను క్యాంపు కార్యాలయానికి పిలిపించి పాఠశాలల్లోని సమస్యలు అడిగి తెలుసుకొని పదో తరగతిలో విద్యార్థులు నైపుణ్యత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు కేజీబీవీలో ఉన్న సమస్యలు స్టేజి నిర్మాణం రేకుల షెడ్డు నా దృష్టికి తీసుకువచ్చారు 15 రోజుల్లో చేయిస్తానని కేజీబీవీ ఎస్ఓ హేమలతకు హామీ ఇచ్చారు కేజీబీవీలో చదివే పదవ తరగతి.బాలికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రామలింగం. హైమత్. 42 పరీక్ష ప్యాడులను అందజేయడంతో ఎమ్మెల్యే చేతుల మీద బాలికలకు పంపిణీ చేశారు. విద్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు.ఘన స్వాగతం పలికిన అధ్యాపక బృందం, విద్యార్థినిలు అనంతరం ఎమ్మెల్యే విద్యార్థినులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్ దేవరకద్ర నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కోఆప్షన్ జి జి పౌలు టౌన్ ప్రధాన కార్యదర్శి జి ప్రతాప్ ఓ బి సి బిసి సెల్ మండల అధ్యక్షులు కమలాకర్ మండల కాంగ్రెస్ నాయకులు ఎస్ శేఖర్ కురువ గోపాల్ శివకుమార్ ఎద్దుల మధుసూదన్ రెడ్డి అనిల్ రెడ్డి జయపాల్ రెడ్డి కే గుండన్న శ్యామ్ సన్ జాకీర్ జయరాజ్ ఆత్మలింగం. రామలింగం సోలోమాన్ సాగర్ ఖాజా కురువ మహాలక్ష్మి కేజీబీవీ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధికి కృషి : సర్పంచ్ హన్మంతు



**గండీడ్ మేజర్ న్యూస్:**గ్రామస్తుల అందరి సహకారంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేశానని గ్రామ సర్పంచ్ కోస్గి హన్మంతు అన్నారు. సర్పంచుల పదవీకాలం జనవరి 31న పూర్తి కానుండడంతో జంగంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సుస్మిత గ్రామ సర్పంచ్ హన్మంతును,వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హన్మంతు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనప్పటినుండి గ్రామంలో రోడ్ల నిర్మాణం, గ్రామ పంచాయతీ భవనం, స్మశాన వాటిక, క్రిమిటోరియం నిర్మించి గ్రామ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హన్మంతు, పంచాయతీ కార్యదర్శి సుస్మిత, ఉప సర్పంచ్ మల్లయ్య,వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ యువజన సంస్థగా స్వామివివేకానంద సేవా బృందం

### - కలెక్టర్ ఉదయ్ కుమార్ చేతుల మీదగా ప్రశంస పత్రం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా ఉత్తమ యువజన సంస్థ అవార్డు ప్రశంస స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ కు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. అవార్డు ప్రధానంలో జిల్లా యువజన, క్రీడా శాఖల అధికారి వీ.సీతారామ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన మంగలి నరసింహ కుటుంబానికి అమెరికాలో ఉంటున్న గోపాలపేట సాయి తేజ 6000 రూపాయలు పంపించగా ఆ కుటుంబానికి జయరాం నిఖిల్ యాదవ్ అందజేశాడు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మంగలి నరసింహ అనారోగ్యానికి గురై మృతి చెందడంతో అతనికి అందరూ ఆడపిల్ల లు ఉన్నారు ఈ విషయం తెలుసుకున్న సాయి తేజ స్పందించి అమెరికా నుంచి 6000 రూపాయలు పంపించగా జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల దగ్గర పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలకు నిఖిల్ యాదవ్ అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాకాంత్ పిడి సురేందర్ రెడ్డి ఉపాధ్యాయుడు హమీద్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ లెక్చరర్‌గా స్రవంతికి ప్రశంసా పత్రం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రం చెందిన ఎన్ స్రవంతి వనపర్తి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో పనిచేస్తున్న ఆమెకు బెస్ట్ లెక్చరర్ గా ఎమ్మెల్యే మెగా రెడ్డి కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నది వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాన్ని అందుకున్నది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ ఎస్పీ రక్షిత కె మూర్తిలు ప్రిన్సిపాల్ ఇందిరా ఝాన్సీ వైస్ ప్రిన్సిపాల్ శార ఏమో శ్రీధర్ రెడ్డి లక్ష్మి సరస్వతి ప్రవీణ్ కుమార్ లో ఉన్నారు.

# మూగజీవాలపట్ల ప్రేమ కలిగి ఉండాలి

### - జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్

### - ఉత్తమ వ్యాసాలు రాసిన 10 మంది విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటో ప్రశంస పత్రాలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జంతువుల సంక్షేమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జనవరి 14 నుంచి 30వ తారీకు వరకు నిర్వహిస్తున్న జంతుసంక్షేమ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా జనవరి 22వ తేదీన జిల్లాలోని 44 పాఠశాలల రెండువేల మంది విద్యార్థులతో జంతు సంరక్షణ పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ వ్యాసాలు రాసిన పదిమంది విద్యార్థులకు శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ చేతుల మీదుగా మెమొంటో ప్రశంసా పత్రాలను అందించడం జరిగిందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్ తెలిపారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జంతు సంరక్షణపై ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి విద్యార్థులు, అధికారులు, ప్రజలకు జంతు సంరక్షణ పై అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలలో పెంపుడు కుక్కలు, ఇంటిదగ్గర పెంచుకునే ఆవులు, గేదెలు మేకలు, గొర్రెలు. కోళ్లను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియ చేస్తు జంతువుల పట్ల క్రూరత్వం ప్రదర్శించేవారికి జంతు సంక్షేమ సంస్థ అధికారి ద్వారా వర్తించే శిక్షలు, జరిమానాలను గురించి ఆయన వీక్షకులకు వివరించారు. ముఖంగా మూగజీవాల (జంతువుల) పట్ల సద్భావంతో మెలగాలని సూచించారు. కుక్క కాటు వలన సంక్రమించే రాబిస్ లాంటి వ్యాధులకు సంబంధించి వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో ఇచ్చి జంతు సంరక్షణ తమ కర్తవ్యంగా భావించాలని కోరారు. స్టాళ్లు ఏర్పాటు చేసిన నెల్లూరు జాతి గొర్రె పొట్టేలు, రెయిన్బో రోస్టర్ కోళ్లు, వివిధ రకాల పశుగ్రాసాలు స్టాళ్లను సందర్శించిన చూపురులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ కే సీతారామారావు పశుసంవర్ధక శాఖ స్టాల్ ను సందర్శించి పశుసంవర్ధక శాఖ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ గోవిందరాజులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి పశుసంవర్ధక శాఖ డాక్టర్లు అధికారులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రం లో శుక్రవారం ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంబురాలు అంబరాన్నంటాయి. వనపర్తి పట్టణంలోని వివిధ పార్టీల, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, సంస్థల కార్యాలయల పై జాతీయ జెండా నింగికెగిసి రెపరెపలాడింది. వనపర్తి పట్టణంలో పాన్‌గల్ రోడ్డు ప్రజా భవన్ ఆఫీస్ దగ్గర ఎమ్మెల్యే మేఘారెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అదే విధంగా పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులుగా చీర్ల చందర్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దగ్గర ఎమ్మెల్యే మేఘారెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. వనపర్తి పట్టణంలో ని బీజేపీ కార్యాలయం దగ్గర నూతనంగా జిల్లా అధ్యక్షులు గా నియమించబడిన డి.నారాయణ ముద్వన్నె ల జెండా ను ఆవిష్కరించారు. బీఆర్ ఎస్ పార్టీ ఆఫీసు దగ్గర జడ్పీ ఛైర్మన్ లోక్ నాథ్ రెడ్డి జాతీయ జెండా ను ఎగరవేశారు. అంతే కాకుండా మాజీమంత్రి డాక్టర్ చిన్నారెడ్డి ఇంటి దగ్గర ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. శ్రీనివాసపురం తిరుమల హిల్స్ లోని సాయికృష్ణ అపార్ట్ మెంట్ ముందు ఎమ్మెల్యే మేఘారెడ్డి జెండా ను ఆవిష్కరించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల, పాఠశాలల, సంస్థలపై జాతి జెండా ను ఎగరవేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ ఉద్యోగుల తదితరులకు తదితరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ గణతంత్ర దినోత్సవం వేడుకలో మున్సిపల్ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్స్, కోఆప్షన్స్ మెంబర్, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ, మహిళా, దివ్యాంగుల, మత్స్యకార ,సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అదే విధంగా బీఆర్ ఎస్ నేతలు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న అధికారులు



**పానగల్ (మేజర్ న్యూస్):** మండలంలోని పలు శాఖలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డు అందుకున్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకలలో అవార్డుల ప్రధానోత్సవం చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న పానగల్ ఎస్సై వేణు, పోలీస్ కానిస్టేబుల్ వర్మ లు ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు, ఆరోగ్య మిత్ర ప్యాట గోవిందు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు, పానగల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది రాంచందర్,సంతోషమ్మ, సుమనశ్రీ, సౌషిల్య, నిర్మల, అలివేలమ్మ, శ్రీనివాస్ కొండ, సుమిత్ర, ఆశ కార్యకర్త రేణుక లకు మండల వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి అవార్డులను అందజేశారు.

## మేము పాలకులం కాదు సేవకులం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ : మేము పాలకులము కాదు సేవకులను అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక గాయత్రీ ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి ప్రసంగించారు. మీ అందరి సహకారం తో నేను అఖండ విజయం సాధించానని, మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఆయన తెలిపారు. మీ అందరి ప్రధాన సమస్య ఒకటి ఉంది అని అదే జి.పి లే అవుట్లు అని, ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా లే అవుట్లను ఏర్పాటు చేసే విధంగా టౌన్ ప్లానింగ్ సహకారం తో మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేసుకుందాం అని ఆయన చెప్పారు. వీలైనంత త్వరగా మీ సమస్య పరిష్కారం అయితే ప్రభుత్వానికి కూడా లాభం చేకూరుతుందని ఆయన అన్నారు. అసెంబ్లీలో కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలపై మాట్లాడడం జరుగుతుందని, ఇతర ఎమ్మెల్యేలను కూడా ఈ విషయంపై మాట్లాడే విధంగా నేను కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రామ కంఠం గురించి కూడా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత పాలకులు గతంలోని అధికారులు వేరని, ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు పాలకులు వేరని, తప్పకుండా ప్రజలకు సహాయం చేసేందుకు వారు పని చేస్తారని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర వచ్చి మీ సమస్యలు ఏమైనా మాకు తెలియపరచవచ్చని మా సిబ్బంది మీకు సహకరిస్తారని, మీ సమస్యలు ఏవైనా వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు నేను కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఏ యొక్క రంగం కూడా నిస్తేజం కాకూడదు అన్నదే కాంగ్రెస్ పార్టీ విజన్ అని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నిలుపుకుందామని, మంచి మంచి ప్రాజెక్టు లను మహబూబ్ నగర్ కు తెచ్చుకుని అభివృద్ధి చేసుకుందాం అని ఆయన చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కి కూడా అవగాహన ఉందని మీ సమస్య పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కూడా కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ నెల 30వ తారీఖున మహబూబ్ నగర్ లో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు డిజిటల్ టెక్ట్స్ బుక్స్ ను ఉచితంగా అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషన్ హాబ్ గాను మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గాను అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమని ఆయన చేశారు. అనంతరం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ , మారెపల్లి సురేందర్ రెడ్డి , చందు యాదవ్, సురేందర్ గౌడ్, వెంఃటేశ్వర చారి, పురుషోత్తం గౌడ్, రామకృష్ణ రెడ్డి, హైదర్ ఆలీ, యం ప్రవీణ్ కుమార్, రాజు పసుల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ముంగిట్లో ప్రజా పాలన

**– గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ రవి నాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నాయని, ప్రజా పాలన కార్యక్రమంతో పేదల ముంగిట్లోకే









ప్రభుత్వం వనిచేస్తున్నాదని జిల్లా కలెక్టర్ రవి నాయక్ పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, సమాజాభివృద్ధి కోసం జిల్లాలోని ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు పున రంకితం కావాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ పిలుపునిచ్చారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన సందేశమిస్తూ జనవరి 26, 1950 నుండి భారతదేశం సర్వసత్తాక సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా అవతరించిందని, మనలను మనమీ పరిపాలన చేసుకునేందుకు ఏర్పాటైన గణతంత్ర దేశంలో ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాల ను ఆమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో ప్రజాపాలన, పారదర్శక పాలనను సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 13 లక్షల 86,853 మంది ప్రయాణికులు పల్లె వెలుగు ,ఎక్స్ప్రెస్ బస్సుల ద్వారా ఉచిత ప్రయాణాన్ని చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 5 లక్షల రూపాయల వైద్యసహాయాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందని ఇది డిసెంబర్ 9,2023 నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులను శాలు వా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పాత్రలను అందజేశారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మహబూబ్నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు డిఆర్వో కె వి వి రవికుమార్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రిపబ్లిక్డేడే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**-డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** రిపబ్లిక్ డే స్ఫూర్తితో రాజ్యాంగ విలువను రక్షించుకుందామని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, తెలంగాణలోని గత ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ అప్రజాస్వామిక పాలన చేశారని తెలిపారు. రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించిందని, లౌకికవాదంతో ముందుకు పోవాలని అవకాశం కల్పించిందన్నారు. తెలంగాణాలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే రెండు గ్యారంటీ పథకాలు అమలుచేశామని, త్వరలో మరో రెండు పథకాలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి సీఎం కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. బీజేపీ హిందూత్వం పేరుతో మతాల మధ్య ప్రజలను విడదీస్తున్నదని ఆరోపించారు. దేశంలోని ప్రజలందరినీ మమేకం చేయడానికి రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం కాపాడడం కోసం, లౌకికవాదాన్ని తీసుకురావడం కోసం









ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, సీనియర్ నాయకులు రంగారావు, ఖాజామహేక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, డీసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అరవింద్ రెడ్డి, ఎన్పీ వెంకటేశ్, రాఘవేందర్ రాజు, రాజేందర్ రెడ్డి వసంత, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, కంచిమి లక్ష్మణ్, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్అలీ, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**– హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై క్యాంపు కార్యాలయంలో జాతీయ పథకం ఎగరవేశారు. అనంతరం ఇందిరానగర్, బలరాం నగర్, హరిజనవాడ తదితర ప్రాంతాలలో జాతీయ పథకాలు ఆవిష్కరించారు, ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆర్డిఓ శ్రీను నాయక్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఆశ్రిత్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మనోహర, ఎం ఈ ఓ కార్యాలయం వద్ద ఎంఈఓ బాసు నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సూపరిండెంట్ డాక్టర్ శివరాం, వ్యవసాయ మార్కెట్ వద్ద కార్యదర్శి భగవంతు, పోలీస్ స్టేషన్లో డిఎస్పి పార్థసారథి, ఆర్టిఏ కార్యదర్శి వద్ద ఆర్టిఏ రాంబాబు, వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా ఈనాడు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, పి ఆర్ డి ఈ దుర్గాప్రసాద్, ఎంపీడీవో ఆంజనేయులు, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం వల్లే స్వేచ్ఛ.. సమానత్వం

**– జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**– బాలుర హై స్కూల్‌లో గౌరవ వందనం స్వీకారం**

**– ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్‌లను ప్రధానం**

**జడ్చర్ల మేజర్‌న్యూస్:** డా.బి.ఆర్అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతిఒక్కరు స్వేచ్ఛ, సమానత్వం పొందుతు న్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో జడ్చర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయాల వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్‌సీసీ విద్యార్థులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నేటి సమాజంలో అందరూ కలిసికట్టుగా, స్వేచ్ఛ, సమానత్వంతో జీవిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ఇండస్ట్రీస్‌ని ఆహ్వానించి ఒక ఇండస్ట్రీకి ఒక పాఠశాలను అప్పగించి జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి సబ్జెక్టును అర్థం చేసుకుని బాగా చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య, మండల విద్యాధికారి మంజుల దేవి, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**– అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**

**ఉండవెల్లి మేజర్ న్యూస్:** శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయజెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య కోసం ఎందరో గొప్ప మహనీయులు త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వతంత్ర సమరయోదంలో బ్రిటీష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేసి చివరగా 1947 ఆగస్టు15 వ తేదీన మన భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారు. భారత దేశాన్ని సర్వసత్తాక లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, స్వతంత్ర,సాంఘిక, సంక్షేమ, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, సమానత్వాన్ని, చేకూర్చడానికి జాతీయా సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతుత్వాన్ని పెంపొందించుటకు వీలుగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారు అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మఖ్తల్ పట్టణంలోని ప్రజా భవన్ లో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బలరాం నాయక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సద్గుణ, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సరోజినీ, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సువర్ణ రాజ్, మార్కెట్ ఆఫీస్ వద్ద సెక్రటరీ చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ ఆఫీస్ వద్ద అధ్యక్షుడు అంబాదాస్ జాతీయ జెండా ఎగుర వేయగా... ఆయాకార్యక్రమాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ఆయా కార్యాలయాల్లో విద్యార్థులకు నోట్ బుక్ లు, పెన్నులు, చాక్లెట్ లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో బీజేపీ నేత బి.కొండయ్య, బీఆర్ఎస్ సీనియర్ నేత దేవరి మల్లప్ప, బీఆర్ఎస్ నేత రాజుల ఆశిరెడ్డి, ఎంపీపీ వనజాదత్తు,మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్, వైస్ చైర్ పర్సన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, సీనియర్ నేత లు చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, బి.నర్సిములు, కట్టా సురేశ్ గుప్తా, కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, వార్డు కౌన్సిలర్ గోలపల్లి శంకరమ్మ, కో ఆప్షన్ మెంబర్ శంషుద్దీన్, కావలి ఆంజనేయులు, మందుల నరేందర్, కట్టా వెంకటేష్, నూరుద్దీన్, ఫయాజ్, శాలం బిన్ ఉమర్, రహీం పటేల్, రంజిత్ రెడ్డి, కల్లూరి గోవర్ధన్, సురేందర్ గౌడ్, పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో తోపాటు మండల విద్యాశాఖ కార్యాలయం. మండల ప్రజా పరిషత్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయాల్లో శుక్రవారం ఆయా అధికారుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడంతో పాటు అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ వేడుకలో విద్యార్థినుల నృత్యాలు ప్రత్యేకత నిలిచాయి. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

***మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు***

**దామరగిద్ద మేజర్న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో జాతీయ జెండాను పండుగ నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ యువకులు పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నరు. ఆశన్ పల్లిలో గ్రామ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ వెంకటమ్మ యువకులు రవీందర్ రెడ్డి దశరథ్ రామ్ హెడ్మాస్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

***దేవుని గుట్ట తండాలో జెండా పండగ***

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా జడ్చర్ల మండలం దేవుని గుట్ట తండా గ్రామ పంచాయతి ఆవరణలో సర్పంచ్ రాములు నాయక్ త్రివర్ణ పతాకం ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రాము, గ్రామ పెద్దలు టీక్య,వెంకటేష్, శంకర్, సురేష్, తార్య, అంగన్ వాడి కార్యకర్త యాదమ్మ, ప్రైమరీ స్కూల్ టీచర్ రోజా రాణి, ఆయా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

***పదవ బెటాలియన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు***

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని బెటాలియన్ కమాండెంట్ ఎన్ వి సాంబయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కమాండెంట్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమాండెంట్ రిటైర్డ్ అయిన అధికారులు సిబ్బందికి శాలువాలతో సత్కరించారు అనంతరం ఎల్లప్పుడూ సక్రమంగా విధులను నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూన్నా అధికారులకు కూడా ఈ సందర్భంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడమే కాదు మన వంతు బాధ్యతగా తమ యొక్క విధులను సక్రమంగా నిర్వర్తించి దేశ సమగ్రతలో భాగస్వామిలు అవ్వాలని సూచిస్తూ వారికి మిఠాయిలను పంచిపెట్టారు. ఇందులో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ లు సాంబశివరావు. అబ్దుల్ రషీద్, నాగభూషణం రాజు, వెంకటేశ్వర్లు, రాజారావు, శ్రీధర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

***బ్రైట్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం***

**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్న్యూస్:** జిల్లా కేంద్రంలోని బ్రైట్ గ్రామర్ పాఠశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జైన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ,విద్యార్థి దశ నుంచి దేశ భక్తిని కలిగి ఉండి ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. ప్రిన్సిపాల్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ కలలు కనాలి కానీ వాటిని సహకారం చేసుకునే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కరస్పాండెంట్ ఉపాధ్యాయులు బహుమతుల ప్రధానం చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులకు, కరస్పాండెంట్ ధన్యవాదాలు తెలిపారు.

***జడ్చర్లలో ఘనంగా గణతంత్ర వేడుకలు***

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్లలో 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంపై తాసిల్దార్ బి. సత్యనారాయణ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిటిలు రాజీవ్ రెడ్డి, మెహబూబ్ అలీ, ఆర్ ఐ లు రవిశంకర్, రాఘవేందర్, టీఎన్జీవో అధ్యక్షుడు కావలి తిరుపతయ్య, సిబ్బంది సలావుద్దీన్, రవి,వెంకట రాములు, కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఏబీవీపీ ఆధ్వర్యంలో..**

**జడ్చర్ల మేజర్న్యూస్ :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో జడ్చర్ల నగరంలోని నేతాజీ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం 100 మీటర్ల జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికుమార్ మాట్లాడుతు గణతంత్ర రాజ్యం అంటే ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి తేజ, డిగ్రీ కళాశాల అధ్యక్షుడు నరేష్ ,నగర ఉపాధ్యక్షులు గణేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ అరవింద్, శరత్, శివ,చందు, శ్రీధర్, అజయ్, మనీ, శ్రీలక్ష్మి, శ్రావణి ,పద్మావతి, శాంతి, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

***ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు***

**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం పై ఎంపీపీ మాధవి, తహసిల్దార్ కార్యాలయం పైఎమ్మార్వో నాగలక్ష్మి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంపై చైర్మన్ లక్ష్మీనారాయణ,పాఠశాలలో, గ్రామపంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వెన్నచేడ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు సేవ రత్న అవార్డు గ్రహీత,ప్రముఖ సంఘ సేవకులు, రాష్ట్ర బిజెపి నాయకులు వెన్న ఈశ్వరప్ప, గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎంపీపీ మాధవి,ఎమ్మార్వో నాగలక్ష్మి, ఎంఈఓ వెంకటయ్య, సర్పంచులు,ఎంపీటీసీలు, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

***కౌకుంట్ల గ్రామపంచాయతీ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు***


















**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ముందుగా అబ్దుల్ కలాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వివేకానంద విగ్రహాలకు పూలమాల వేసి, అనంతరం గ్రామ సర్పంచ్ స్వప్న కిషన్రావు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలి నరసింహులు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు షేక్ అబ్దుల్ జాంగిర్, శేఖర్రెడ్డి, ఉపాధ్యాయులు సుమన్ మహారాజ్ వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, నరేష్, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

***రైతు వేదికలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు***

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో రైతు వేదిక దగ్గర గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏఈఓ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, రైతు సమన్వయ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కురువ రవి, గొల్ల వెంకటన్న, నాయకులు శేఖర్ రెడ్డి, ప్రభు, పాపిగానీ ఆంజనేయులు, గ్రామ పెద్దలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**మద్దూరు మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉమ్మడి మద్దూరు మండలంలో మొదటగా పోలీస్ స్టేషన్ తరువాత పలు కార్యాలయల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలాల ఆవరణలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ, చేశారు, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్తి నీ లు ప్రజాపతినిదులు తది తరులు పాల్గోన్నారు.

***జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు***

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ రాజు, సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్ నీలి నర్సింలు గ్రామం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, షేక్ అబ్దుల్ జాంగిర్ ,వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, నరేష్, ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

***ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు***

**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం తో పాటు అందరికీ న్యాయం అందించాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నదాసరి నర్సిములు,ఉప సర్పంచ్,వాడ్వట్ పూల రంగప్ప,మాజీ యస్.యం.సి చైర్మన్, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం అంగన్వాడి టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

***తహసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు***

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా తహసిల్దార్ ఎల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉపసర్పంచ్ నీలి నరసింహులు, శేఖర్ రెడ్డి, షేక్ అబ్దుల్ జాంగిర్, శివకుమార్, సాంబశివుడు, తాసిల్దార్ సిబ్బంది, గ్రామపెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కోయిలకొండ మేజర్న్యూస్:** జాతీయ జెండాను తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ భరత్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం, ఎంఈఓ కార్యాలయంలోఎంఈఓ లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాంపాల్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విజయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల ముందు జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశికళ బీమ్ రెడ్డి జెడ్పిటిసి విజయవాడ రెడ్డి వైస్ ఎంపీపీ పారుపల్లి కృష్ణయ్య, సర్పంచ్ కృష్ణయ్య, ఎంపిటిసిరోజా జగన్ గౌడ్, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, రామస్వామి, నాగరాజు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

***ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు***

**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల ఉపాధ్యాయులు పురవీధుల గుండా విద్యార్థులచే ప్రభాత బేరి నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు గ్రామపంచాయతీలు పార్టీ కార్యాలయాలు స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాల కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ కిరణ్మయి జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపీపీ భీమమ్మ ఎం ఆర్ సి భవనం ఆవరణలో ఎంఈఓ శంకర్ నాయక్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచి అక్కి లావణ్య జాతీయ జెండాను ఎగురవేశారు. దీంతోపాటు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై కురుమూర్తి హొంగార్డు రమేష్ తో జాతీయ జెండాను ఎగురవేయించారు.

***ఘనంగా మైనారిటీ బాలికల స్కూల్లో గణతంత్ర దినోత్సవం వేడుకలు***

**ఉండవెల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శుక్రవారం మైనారిటీ బాలికల స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మలత, పరంజ్యోతి, గీత, రిజ్వానా, కౌసర్, నస్రిన్, రాధా, అరుణ, విమల, నాజియా, హజీరా, మంజుల, చంద్రిక, సుభాషిని, నాజియా, మహేశ్వరి, రజిత, లక్ష్మి, కవిత, పద్మావతి, అమీనా, మంజుల, హారిక, హేమావతి, దివ్యశ్రీ, రామేశ్వరి, రుక్సానా, పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సి.కృష్ణయ్య మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఆర్. శేఖర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి హెచ్‌ఎం కళ్యాణి. మండల వ్యవసాయ కార్యాలయంలో రాజేష్ ఖన్నా మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో కె విష్ణు చారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాహుల్ ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌లో వార్డెన్ తుర్య నంద్ బీసీ సంక్షేమ హాస్టల్లో వార్డెన్ రాములు కేజీబీవీలో ఎస్ఓ హేమలత విద్యుత్ సబ్ స్టేషన్‌లో మండల విద్యుత్ అధికారి సురేష్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ గ్రంథాలయంలో శాఖ నిర్వహకులు చంద్రన్న మండల పశువైద్యాధికారి కార్యాలయం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయా శాఖ అధికారులు, మండలములోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో పంచాయతీ కార్యదర్శులు ఎగరవేశారు. సాందీప పాఠశాలలో విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య ప్రిన్సిపాల్ కృష్ణయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ ఎస్ శేఖర్ మండల కోఆప్షన్ సభ్యులు మహమూద్ మండల గిర్దవర్లు తిరుపతయ్య , శశికిరణ్ ఎంపీ ఓ అనిల్ కుమార్, ఏపీవో నవీన్ కుమార్ ఏపిఎం కె విష్ణు చారి సూపరిడెంట్ మోసీన్ సీనియర్ అసిస్టెంట్ మద్దిలేటి, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

**అమరుల త్యాగాలు ఎల్లప్పుడూ స్మరించుకోవాలి**
**– కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి**

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అమరులు త్యాగాలు ఎల్లప్పుడూ స్మరించుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహాత్ముల త్యాగాలతోనే మనకు స్వాతంత్రం వచ్చిందని వారిని స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆశాదీప్ రెడ్డి యువసేన నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ గొప్ప దార్శనికుడు– పీయూ వీసీ లక్ష్మి కాంత్ రాథోడ్**

మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ : పాలమూరు యూనివర్సిటీ లో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఉపకులపతి రాథోడ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం చాలా పటిష్టమైనదని, యూనివర్సిటీలో ఉన్న వసతులను ఉపయోగించుకొని ఉన్నత స్థానానికి ఏదగాలని అభిలాషించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ గిరిజ మంగతాయారు, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా మధుసూదన్ రెడ్డి, డా కుమారస్వామి యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్, డా బషీర్ అహ్మద్ డా నూర్జా హన్, డా భూమయ్య, డా అర్జున్ కుమార్, డా జంగం విశ్వనాథ్,డా శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి పి ఆర్ ఓ–రవి కుమార్ నాన్–టీచింగ్ సిబ్బంది ఎ. ఆర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవీందర్, సూర్య,రామ్మోహన్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మల్లికార్జున రావు యంపీడీఓ కార్యాలయంలో యంపీడీఓ శ్రీలత వ్యవసాయ అధికారులు కృష్ణ కిషోర్ పోలీసు స్టేషన్ లో ఏఎస్సై ఆనంద్ కస్తూరిబా పాఠశాలలో ప్రిన్సిపాల్ మాధవి మహిళా సమాఖ్య లో ఏపీఎం జీవరత్నం ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ జ్యోతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మెడికల్ ఆఫీసర్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం లో జనార్ధన్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు బీజేపీ పార్టీ అధ్యక్షుడు రాజు టీడీపీ అధ్యక్షుడు ఆంజనేయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అనంతయ్య అధికారులు డిప్యూటీ తహశీల్దార్ విష్ణు ప్రియ గిర్దావారు కిరణ్ కుమార్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఎంపీఓ భద్రు నాయక్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు సర్పంచ్ గోపాల్ గౌడ్ ఆయా పార్టీల నాయకులు నర్సింహ చారి బంగ్లా రవీ నవాజ్ రెడ్డి శేఖరయ్య హజహర్ అలీ మెండె అంజయ్య శ్రీనివాస్ కోట్ల రాజేష్ శ్రీహరి బంక మల్లేష్ బంక ఆంజనేయులు ఉపాధ్యాయ బృందం అంగన్వాడి టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

**పంచాయతీ ఉద్యోగుల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో**

జడ్చర్ల మేజర్ న్యూస్ : పంచాయతీ ఉద్యోగుల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని సంక్షేమ సంఘం భవనం వద్ద శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చలపతి, రవీందర్ రెడ్డి, అనంతయ్య, హుస్సేన్, బసంత్, ఆంజనేయులు, వెంకటయ్య, నరసింహులు, ఖదీర్, పాల్గొన్నారు.

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో ఆట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా తహసిల్దార్ ఎల్లయ్య మరియు గ్రామ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ప్రధాన ఉపాధ్యాయులు సుమన్ మహరాజ్, విద్యా కమిటీ చైర్మన్ రాజు, ఉప సర్పంచ్ నీలి నరసింహులు, ఎంఆర్సి శ్రీనివాసులు, షేక్ అబ్దుల్ జాంగిర్,కేబీఆర్ గౌడ్, తదితరులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించగా తహసిల్దార్ కార్యాలయం పై తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్స్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే రాజాపూర్ ముఖ్య కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏబీవీపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై బీఆర్ఎస్ నాయకులు జెండా ఆవిష్కరించగా.. బిజెపి కార్యాలయం వద్ద బిజెపి నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**బాలానగర్ న్యూస్:** బాలానగర్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల సమక్షంలో విశ్వబ్రాహ్మణ కార్యాలయం ముందు మండల అధ్యక్షులు %ఎ% మాధవచారి గారు జెండా ఆవిష్కరించి సంఘ సభ్యులకు గణతంత్ర దినోత్సవ
















శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోవిందాచారి ,రవిచారి కోశాధికారి ఆంజనేయులుచారి ప్రధాన కార్యదర్శి రవికుమార్ చారి, గౌరవ అధ్యక్షులు మాధవచారి, ఆచారి, చక్రంచారి, సత్యంచారి, అలాగే మిగతా కార్యవర్గ సభ్యులు కుమార్ చారి, కమలాకర్ చారి, కిరణ్ చారి, సత్యం చారి, కృపాకర్ చారి, వెంకటేష్ చారి,శ్రీకాంత్ చారి, శేఖర్ చారి, హరి చారి, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో ని పోలీస్ ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎస్పీ రక్షిత కె మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రామదాసు తేజవత్, డీఎస్పీ ఆనంద రెడ్డి , జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూదన్ , జిల్లా ఆర్ ఐ లు శ్రీనివాస్ అప్పలనాయుడు, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల, మేజర్ న్యూస్ :** వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ వరలక్ష్మి. ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ఎంపీడీఓ కథలప్ప. పోలీసుస్టేషన్ దగ్గర ఎస్ఐ రవిప్రకాష్. వ్యవసాయ కార్యాలయం దగ్గర ఎఒ డాకేశ్వర్ గౌడ్. ఆసుపత్రి దగ్గర డాక్టర్ వంశీకృష్ణ. గ్రామ సచివాలయం దగ్గర సర్పంచ్ వంగూరు నరసింహ రెడ్డి లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వీపనగండ్ల గ్రామపంచాయతీ దగ్గర సర్పంచ్ నరసింహ రెడ్డి వివిధ రంగాలలో ఉన్న ప్రముఖులను సన్మానించారు. ప్రముఖులతో పాటు ఉద్యోగులను. రిటైర్డ్ ఉద్యోగులను మాజీ ప్రజాప్రతినిధులను. గ్రామపంచాయతీ కార్మికులను సైతం సన్మానించి సర్పంచ్ ఆకర్షనగా నిలిచారు.ఈ సందర్బంగా మండల కోఆ ప్షన్ సభ్యురాలు మౌలాన్ బీ రజాక్ గ్రామపంచాయతీ మహిళ కార్మికులకు చీరలు పంపిణి చేశారు.ఆయా గ్రామపంచాయతీల దగ్గర జాతీయ జెండాలు రెప రెపలాడాయి. కార్యక్రమంలో ఎంపీపీ కామళేశ్వర్ రావు. ఎంపీటీసీ భాస్కరెడ్డి ప్రజాప్రతినిధులు. ఉద్యోగులు. పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**పానగల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వేకువ జామున ప్రభాతభేరి నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై వేణు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. తాహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో రఘురాం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ ఈఈ చెన్నయ్య, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, శాఖా గ్రంథాలయంలో సహాయ గ్రంథాలయ అధికారి ఇక్బాల్, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు, కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, గోవర్ధన్ సాగర్, పుల్లారావు,ఎం భాస్కర్ యాదవ్, ఎంపీటీసీ హైమావతి పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శు క్రవారం 26 జనవరి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల తహసిల్దార్ మురళి గౌడ్, తాసిల్దార్ కార్యాలయం ముందు జెండాను అధికారుల సమక్షంలో ఎగరవేశారు. అదేవిధంగా స్థానిక మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో ప్రసన్న కుమారి జెండాను ఆవిష్కరించారు, మరియు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటస్వామి జెండాను ఆవిష్కరించారు. వీరితోపాటు మండల కేంద్రానికి చెందిన వివిధ ప్రభుత్వ కార్యాలయంలో మరియు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణతంత్ర దినోత్సవ జెండా కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు కృష్ణయ్య రాజ్యాంగం గురించి, స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరుల గురించి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు చక్కగా వివరించారు. ఈ జెండా కార్యక్రమాల్లో మండల అధికారులు, మండల, గ్రామ ఉపాధ్యాయులు, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో హుస్సేన్ అప్ప పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచి శ్రీనివాసులు జెండా ఎగురవేశారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ కృష్ణకుమారి జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ముందు హెచ్‌ఎం రమాకాంత్ ఎస్బిఐ బ్యాంకు ముందు మేనేజర్ సాయి కృష్ణ వ్యవసాయ కార్యాలయం ముందు ఏ ఈ ఓ నాగరాజు జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య జెడ్పిటిసి మందా భార్గవి వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ రైతుబంధు మండల కన్వీనర్ తిరుపతయ్య యాదవ్ ఎంపీటీసీ కేతమ్మ టిఆర్ఎస్ నాయకుడు కోదండం గ్రామ పెద్దలు తదితరులున్నారు ఎంపీపీ సంధ్య భర్త రైతుబంధు కన్వీనర్ తిరుపతయ్య యాదవ్ పుట్టినరోజు కావడంతో అతనికి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల ప్రాథమికోన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రభాతభేరిలో పాల్గొన్న విద్యార్థులు పుర విధులగుండా జై భోలో భారత్ మాతాకీ జై అంటూ మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ శ్రీ సత్యనారాయణ యాదవ్ బహుమతులను ఇప్పించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్రీ సత్యనారాయణ యాదవ్, ఎంపిటిసి సభ్యురాలు శ్రీమతి పార్వతమ్మ వెంకటయ్య నాయుడు, వార్డ్ మెంబెర్స్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ రాములు యాదవ్, ఎస్ఎంసీ మాజీ అధ్యక్షులు శ్రీ మోహన్, శ్రీ కురుమన్న, పెద్దలు కురుమన్న, చంద్రయ్య, గ్రామ యువత, ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, రేణుక, మాధవి లత, రాజు, రవి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన :ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ నిధులనుంచి మంజూరైన 20 లక్షలతో శ్రీ ఆది ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేశారు. శ్రీ ఆది ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు ఆలయ పూజారులు రాఘవేంద్రరావు ,రఘురామాచారి ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ శశికళభీ0రెడ్డి, జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, ఎంపిటిసిలు రోజా జగన్ గౌడ్, సత్య య్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, నాయకులు రాము నాయక్, రవి నాయక్, మోహన్ రెడ్డి, నాగరాజు, రామస్వామి, గౌస్, నరేందర్ గౌడ్, శేఖర్, విక్రమ్ గౌడ్, పాల్గొన్నారు.

## డిఈఓ రవీందర్‌కు ఉత్తమ జిల్లా అధికారి అవార్డు



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ ఉత్తమ జిల్లా అధికారిగా అవార్డ్‌కు ఎన్నికయ్యారు. అవార్డు ను జిల్లా కలెక్టర్ రవి గుగులోథ్ నాయక్, ఎస్పీ హర్షవర్ధన్, ఎమ్మెల్యే ఎన్నె0 శ్రీనివాసరెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఎమ్మెల్యే ఆశ సాధన మహబూబ్నగర్ ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా అవార్డును డిఇఓ రవీందర్ కు ప్రకటించారు.

## ఉత్తమ డిప్యూటీ తాసిల్దార్‌గా వెంకటరమణ



**వంగూరు మేజర్‌న్యూస్:** తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ జిల్లాస్థాయిలో ఉత్తమ డిప్యూటీ తాసిల్దార్ గా ఎంపికయ్యారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఉదయ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అందరి అభినందనలు ఆయన అందుకున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ చేతుల మీదుగా సర్పంచ్ కాయితి భారతమ్మ ఉప సర్పంచ్ వేమారెడ్డి వార్డు సభ్యులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## దేపల్లి అంగన్వాడీ టీచర్ నిర్లక్ష్యం



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేపల్లి గ్రామానికి చెందిన అంగ న్వాడీ టీచర్ హేమలత జాతీయ జెండాను ఆవిష్కరించి సరిగ్గా తాడును బిగించకపోవడంతో కిందికి జారిపోయింది. జాతీయ జెండా పై ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. సంబందించిన అంగన్వాడీ టీచర్ హేమలత పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు జోగులాంబ గద్వాల జిల్లాకుఇంచార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ రాక

**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కు పలు అభివృద్ధి పనులకు జిల్లాకు రానున్న మంత్రి. ఉదయం 10 గంటలకు అల్లంపూర్ జోగులాంబ దేవాలయం దర్శనం తర్వాత అల్లంపూర్ చౌరస్తా 100 పడకల ఆసుపత్రి పరిశీలన తర్వాత 11 గంటలకు ఎర్రవల్లినూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత మొదటిసారి మంత్రిఅలంపూర్ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా తాలూక లోని అన్ని మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉండడంతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఉత్తమ అవార్డును అందుకున్న ఆశ వర్కర్

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవల వేడుకలో భాగంగా అన్న సాగర్ గ్రామానికి చెందిన అనంద ఆశ వర్కర్ ఉత్తమ అవార్డుకు ఎంపికయింది శుక్రవారం నారాయణపేట జిల్ల కలెక్టర్ కోయ హర్ష ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగింది.

# తెలంగాణలో 10 నుంచి 12 ఎంపీ స్థానాలు గెలుస్తాం

### - బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డీకే అరుణ



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో28న పార్లమెంట్ క్లస్టర్ సమావేశం జిల్లా బిజెపి కార్యాలయంలో శుక్రవారం బిజెపి నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ, ఈనెల 28న క్లస్టర్ సమావేశంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. క్లస్టర్ సమావేశానికి కేంద్ర మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడు పార్లమెంటు స్థానాలను కలిపి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రిపరేషన్ లో భాగంగానే కేంద్ర మంత్రి అమిత్ షా క్లస్టర్ మీటింగ్ కు హాజరవుతున్నారన్నారు. సమావేశంలో పార్లమెంట్ స్థాయి నాయకులకు కార్యకర్తలకు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దిశా నిర్దేశం మార్గదర్శనం చేయనున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఐదు రాష్ట్రాల్లో జరిగితే మూడు రాష్ట్రాల్లో బిజెపి మెజారిటీ స్థానాలు గెలిచి అధికారాన్ని చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ అవినీతి అరాచకాలను పారద్రోలాలని తెలంగాణ ప్రజల్లో వ్యతిరేకతను నింపింది బిజెపి. ప్రాజెక్టుల్లో అవినీతి దళిత ,గిరిజన, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని దానిపై అనేక ఉద్యమాలు బిజెపి చేసిందన్నారు. బిజెపిపై కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి ప్రజలను కాంగ్రెస్ వైపు మలుచుకొని అతి కష్టంగా గెలిచిందన్నారు. దాంతో దేశాన్ని గెలిచిన విధంగా ఉప్పొంగి ఉప్పొంగి పోతున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నది దేశంలో కేవలం రెండు రాష్ట్రాల్లో మాత్రమే తెలంగాణలో అత్యధికంగా 10 నుంచి 12 ఎంపీ స్థానాలు బిజెపి గెలుచుకుంటుందన్నారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు కూడా బిజెపి గెలుస్తుందన్నారు. భారీ మెజారిటీతో ఎంపి స్థానాలు గెలిచి మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తామన్నారు. ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అవుతారన్నారు. పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు .రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి .శ్రీ వర్ధన్ రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి కె వి ఎల్ ఎన్ రాజు ఏపీ మిథున్ కుమార్ రెడ్డి. ప్రశాంత్ రెడ్డి. బంటు రమేష్ . అందే బాబయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అప్పుల పాలయింది

### - అవినీతి అరాచక పాలన చేసింది కేసీఆర్ కుటుంబం - మాజీ ఎంపీ మంద జగన్నాథం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే రాష్ట్రం అప్పుల పాలయిందనీ మాజీ ఎంపీ మంద జగన్నాథం మండిపడ్డారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కెసిఆర్ కుటుంబ పాలనలో అవినీతి అరాచక పాలన తోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైందని ఆరోపించారు. అధికారంలో ఉండి రాష్ట్రాన్ని రాబందుల దోచుకున్నారని విమర్శించారు, టిఆర్ఎస్ బిఆర్ఎస్ గా మారినప్పుడే అంతానికి పునాది పడిందని మంద జగన్నాథం జోస్యం చెప్పారు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా పాలన సాగించి ప్రజలు, పార్టీ శ్రేణులను ఏమాత్రం పట్టించుకోలేదని దాంతో ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమిపాలైందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు గడవక ముందే బిఆర్ఎస్ నేతలు విచక్షణ కోల్పోయి, ఓటమిని జీర్ణించుకోలేక ఆవాకులు చేవకులు పేలుతున్నారని వారి తీరును ఎండగట్టారు. ప్రభుత్వం ఏర్పడిన వారంలోనే రెండు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ నేతల బట్టలు విప్పి ఇంటికి సాగనంపిన వారికి బుద్ధి రాలేదని విమర్శించారు. అసెంబ్లీ మాదిరిగానే లోక్ సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బిఆర్ఎస్ నేతలకు లేదని తేల్చి చెప్పారు. పూలే విగ్రహం ఏర్పాటు గురించి కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ట్యాంక్ బండ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏనాడైనా కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు పూలమాల వేశారా అని ప్రశ్నించారు. బతుకమ్మ, జాగృతి పేరుతో కవిత విదేశీ పర్యటనలకు వెళ్లి కోట్లాది రూపాయలు పోగేసుకున్నదని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుపోయిన కవిత కాంగ్రెస్ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని జగన్నాథం అన్నారు. దళిత మంత్రులైన రాజయ్య, కొప్పుల ఈశ్వర్ లను అవమానపరిచిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని మండిపడ్డారు. కాగా లోక్ సభ ఎన్నికల్లో పార్టీ తనకే టికెట్ కేటాయిస్తుందని మందా జగన్నాథం ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు విచక్షణ కోల్పోయి పిచ్చెక్కినట్లు మాట్లాడడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించడం వదిలేసి వారే తప్పు చేసినట్లుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీలకు ఓటు వేయొద్దని బాలాజీ సింగ్ ప్రజలను కోరారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ నేతలు డ్రామాలాడుతున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, పసుల సుదర్శన్ రెడ్డి, బాలస్వామి గౌడ్, రామస్వామి, జమ్ముల శ్రీకాంత్, యువ నాయకులు సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పులిజాల చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు మొదటి వార్షికోత్సవ వేడుకలు : ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ మొదటి వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ మొదటి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించిన కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు కొందరు వ్యక్తులు అంబేద్కర్ ను కొందరికే పరిమితం చేసి చూస్తున్నారని, అది ముమ్మాటికీ తప్పిదమని, ఈ దేశ భవిష్యత్తు అంతా భవిష్యత్తు పునాదుల కోసం ఆయన ఎంతో చెమటోడ్చి భారతదేశానికి ఒక దిక్సూచిని అందించిన మహానుభావుడు అని కొనియాడారు ఆయన కల్పించిన హక్కుల ద్వారానే ఈ దేశంలో అందరికీ సమన్యాయం పొందేందుకు వీలు పడిందని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గంలోని రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాడని, అలాగే దేశంలో కూడా సనాతనమైన మార్పులు జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చత్రు నాయక్. అలివేల. శివ.అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు. కొయ్యల శ్రీనివాసులు. కాశన్న యాదవ్. మల్లికార్జున్. మోపతయ్య. రామనాథం. స్థానిక అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు అనిల్. ,ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీపీ పై జరిగిన దాడికి కాంగ్రెస్ కు ఎలాంటి సంబంధం లేదు : మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి



**పానగల్ (మేజర్ న్యూస్ ):** మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం పానగల్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి పై జరిగిన దాడికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత వెంగళాయిపల్లి ఎంపిటిసి కేతేపల్లి రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులు గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారేనని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు, దళిత బంధు పథకం ఇవ్వలేదని దాడి జరిగినట్లు తెలుస్తుందాన్నారు, ఎంపీపీ పై జరిగిన దాడిని తాము కూడా ఖండిస్తున్నామని అన్నారు, ఎంపీపీ పై జరిగిన దాడిని ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీకి మంత్రి జూపల్లికి అంటగట్టడం మంచిపద్ధతి కాదన్నారు, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ చేసిన ఆరోపనలను తీవ్రవంగా కండిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ దాడులు జరిగినా అధికార కాంగ్రెస్ పార్టీకి అంటగట్టడం విడ్డురంగా ఉందన్నారు, అర్ధంపర్థం లేని ఆరోపణలు చేయడం మాని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు, సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ సాగర్, పుల్లారావు, ముంతా భాస్కర్ యాదవ్, బ్రహ్మయ్య, రాము యాదవ్, బాల్ రాజ్ యాదవ్, గోపాల్ రావు, లోకా రెడ్డి,విష్ణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.